క్లుప్తంగా

ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ



ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మహేశ్వరం: మండల కేంద్రంలోని మావురాల ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, పూజా కార్యక్రమాలు గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఆలయంలో మండప పూజలు, ధాన్య నివాసం, శాంతి హోమం, బలిహరణం, పుష్పదివాసం, అభిషేకం, కుంకుమార్చన చేశారు. ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ ప్రియాంక, శివగంగ రాజరాజేశ్వర ఆలయ డైరెక్టర్ చంద్రయ్య ముదిరాజ్, బీఆర్ఎస్ యువ నాయకులు రాజేశ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధిలోని భూపేశ్‌గుప్తానగర్ కాలనీలో నిర్వహించిన అయ్యప్పస్వామి ఉమ్మడి మహాపడిపూజ మండల పూజా కార్యక్రమాలు బ్రహ్మశ్రీరమణ గురుస్వామి చేతుల మీదుగా కాలనీ అధ్యక్షులు కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ నారగోని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సన్నిదాన గురుస్వామి వెంకటగిరిగౌడ్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం



థీమ్‌పార్కు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: బీఎస్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బీఎస్‌రెడ్డినగర్ ఫేజ్‌3లో రూ.1.25 కోట్ల తో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న థీమ్ పార్కు పనులను ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ దాదాపు ఎకరం స్థలంలో అద్భుతమైన థీమ్ పార్కు నిర్మించనున్నట్లు తెలిపారు. పార్కులో అద్భుతమైన బుద్ధ విగ్రహం , యోగా చేసుకోవడానికి స్థలం , ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ప్లేపార్కు, వాకింగ్ ట్రాక్, గార్డెన్ నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో బీఎస్‌రెడ్డినగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, అనిల్‌చౌదరి, రాఘవేందర్‌రావు, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా రథోత్సవం

తలకొండపల్లి: మండల పరిధిలోని రాంపూర్ శ్రీ వేంటేశ్వర స్వామి ఆలయ బ్రహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం తెల్లవారుజామున రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నుంచి రథశాల వరకు ఊరేగింపు నిర్వహించారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, ఈఓ స్నేహలత, క్లర్క్ ఆంజనేయులు, శివ, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ చేపట్టండి

తలకొండపల్లి: రెండో విడత గొర్రెలను తక్షణమే పంపిణీ చేయాలని గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం మండల కార్యదర్శి పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో గొర్రెల, మేకల పెంపకందార్లు కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో పెంటయ్య పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం మొదటి విడతలో మాత్రమే గొర్రెలను పంపిణీ చేసిందని, రెండో విడత గొర్రెలను ఇప్పటివరకు పంపిణీ చేయలేదన్నారు. దీంతో పనిలేక పెంపకందార్ల జీవితాలు అగమ్యగోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వమైనా పెంపకందార్ల జీవితాల బాగు కోసం అవసరమైన నిధులు మంజూర్ చేసి ప్రాధాన్యత ప్రకారం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకోవాలన్నారు. సంఘం మండల అధ్యక్షుడు మల్లయ్య, శ్రీశైలం, రవీందర్, యాదయ్య, రామచంద్రయ్య, తిరుపతి, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

మొయినాబాద్‌రూరల్: రక్తదానంతో ప్రాణదాతలు కావాలని చిలుకూరు బాలాజీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రావు బారు అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ సమీపంలోని చిలుకూరు బాలాజీ ఫార్మసీ కళాశాలలో మేనేజ్‌మెంట్ రమేష్‌బాబు పుల్లా, మధుసూదన్‌రెడ్డి, నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రావు బారు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి మంచిదన్నారు. చిలుకూరు బాలాజీ కళాశాలలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ భాస్కర్, రామారావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిరోజా, నీలోఫర్ ఆసుపత్రి వైద్యులు బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేందర్‌నాయక్, రక్తదాన కోఆర్డినేటర్ డి.రమాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'అభయహస్తం'పై ఆశలు



మీర్‌పేట: అభయహస్తం దరఖాస్తులు స్వీకరిస్తున్న కమిషనర్ వాణి, కార్పొరేటర్ భిక్షపతిచారి

వెల్లువలా విన్నపాలు

- జనవరి 6 వరకు కొనసాగనున్న కార్యక్రమం
- ప్రజా సంక్షేమమే లక్ష్యం
- మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

మహేశ్వరం: ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు గ్యారంటీ పథకాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కందుకూరు ఆర్డీఓ సూరజ్‌కుమార్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక కౌంటర్ల ద్వారా మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ప్రజలకున్న సందేహాలను అధికారులు తీర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ప్రజాపాలన ప్రత్యేకాధికారి రాజేశ్వర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీపీ సునితానాయక్, మహేశ్వరం సర్పంచ్ ప్రియాంక, ఎంపీటీసీ సభ్యుడు సుదర్శన్ యాదవ్, ఎంపీడీఓ నర్సింహ, మండల వ్యవసాయాధికారి నాగమణి, మండల కోఆప్షన్ సభ్యుడు అదిల్, పంచాయతీ కార్యదర్శి వజ్రలింగంతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

తుక్కుగూడ: ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి జానకీరామ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరించిన కమిషనర్

మీర్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని 46 డివిజన్లలో గురువారం ప్రారంభమైంది. సిర్లాహిల్స్ కమ్యూనిటీహాల్‌లో 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి భిక్షపతిచారి, కమిషనర్ వాణి ప్రారంభించి ఆరు గ్యారంటీలకు సంబంధించిన అభయహస్తం దరఖాస్తులను అర్హుల నుంచి స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఓ అంజన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్యగౌడ్, అంగన్‌వాడీ టీచర్ అరుణ, ఆశావర్కర్ మానస, స్థానికులు పద్మశ్రీ, చందు, రమేశ్, గోపాల్, సత్తయ్య, వెంకటయ్య, మనోహర్, శివకుమార్‌చారి, జయమ్మ, మంజుల, అరుంధతి పాల్గొన్నారు.

అనూహ్య స్పందన



మహేశ్వరం: ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ సూరజ్‌కుమార్, అధికారులు

బడంగ్‌పేట్: ప్రజాపాలన కార్యక్రమాన్ని బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత గురువారం ప్రారంభించారు. ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని 32 డివిజన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు క్యూ కట్టారు. కార్యక్రమానికి ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించింది. లబ్ధిదారులకు ఎలాంటిఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లుచేశారు.

ప్రజలు సద్వినియోగం చేసుకోండి

తుక్కుగూడ: ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వెంకటరామ్ సూచించారు. గురువారం మున్సిపాలిటీలో పరిధిలోని పలు వార్డుల్లో కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించి.. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల వారీగా దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

హుడాకాంప్లెక్స్: ఆరు గ్యారంటీలకు అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి తెలిపారు. గురువారం వార్డు కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అరుణతో కలిసి శ్రీవాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చూడాలని సూచించారు. జనవరి 6 తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే చెరుకుతోటకాలనీ, వెంకటేశ్వరకాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రాలను జీహెచ్ఎంసీ ప్రత్యేక అధికారి చంద్రకాంత్‌రెడ్డి సిబ్బందితో కలిసి పరిశీలించారు. కార్యక్రమంంలో డాక్టర్స్ కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జయని రామ్మూర్తి పాల్గొన్నారు.

దరఖాస్తు ఫారాల కోసం తిప్పలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన సరూర్‌నగర్ డివిజన్‌లో అస్తవ్యస్తంగా తయారైంది. సరైన మార్గ నిర్దేశాలు లేకపోవడంతో గందరగోళం నెలకొంది. ప్రజలకు దరఖాస్తు ఫారాలు అందక ఇబ్బంది పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కోసం గురువారం నుంచి జనవరి 6వ వరకు దరఖాస్తులను స్వీకరిస్తోంది. అయితే ఏర్పాట్ల నిర్వహణలో అధికారులు విఫలమయ్యారు. దీంతో ఫారాలు దొరకకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఫారాలు అందని అర్హులు జిరాక్స్ కాపీలు తెచ్చుకొని దరఖాస్తులు చేసుకున్నారు. ప్రజలకు సరిపడా దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరారు.

పేదల సంక్షేమం కోసం

కందుకూరు: ఆరు గ్యారంటీల పథకాలను అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని కందుకూరు వైస్ ఎంపీపీ శమంతరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నేదునూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా శమంతరెడ్డి మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పని చేస్తోందన్నారు. అర్హులందరూ ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.



సరూర్‌నగర్ వార్డు కార్యాలయంలో ఫారాల కోసం నిలబడ్డ మహిళలు



బడంగ్‌పేట్‌లో..



తుక్కుగూడలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కేఎల్లార్



హుడాకాంప్లెక్స్: దరఖాస్తులు స్వీకరిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి, అధికారులు



అమీర్‌పేట్‌లో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ మహమూద్ అలీ

పేదల సంక్షేమమే మోదీ లక్ష్యం



సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న శ్రీశైలంగౌడ్

మహేశ్వరం: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అమీర్‌పేట్ గ్రామ సర్పంచ్ శ్రీశైలంగౌడ్ సూచించారు. గురువారం మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో వికసిత్ భారత్ యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ ఫిర్యాదు



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న సుమన్‌గౌడ్

పహాడీషరీఫ్: మామిడిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 99/1లోని ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ వైఎస్సార్‌టీపీ నాయకుడు సుమన్ గౌడ్ గురువారం బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు విలువైన ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. రెవెన్యూ అధికారులు స్పందించకపోతే కలెక్టర్ కార్యాలయం ఎదుట దీక్షకు దిగుతానని హెచ్చరించారు.

ఘనంగా వింటర్ కార్నివాల్



నృత్యం చేస్తున్న విద్యార్థులు

బడంగ్‌పేట్: తిరుమలగిరిలోని పల్లవి మాడల్ స్కూల్‌లో గురువారం ఘనంగా వింటర్ కార్నివాల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్, హెల్త్‌కేర్ ఎన్జీవో వ్యవస్థాపకుడు ముజ్తాబా పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. ఆటపాటలతో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పాలకమండలి సభ్యులు

బాలాపూర్ సహకార సంఘం చైర్మన్ పెంటారెడ్డి

బడంగ్‌పేట్: బాలాపూర్ సహకార సంఘం బలోపేతానికి పాలక మండలి సభ్యులు సహకరించాలని సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి కోరారు. అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. గురువారం బండ్లగూడ ఖాల్సా బాలాపూర్‌లో చైర్మన్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే మల్టీపర్పస్ సహకార సంఘంగా బాలాపూర్ సహకార సంఘాన్ని తీర్చిద్దామని స్పష్టం చేశారు. రైతులకు రుణాలతో పాటు బ్యాంక్ ఆభరణాలపై రుణాలు, స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రుణాలతో ఫిక్స్‌డ్ డిపాజిట్లు, డ్వాక్రా గ్రూపులకు రుణాలు అందించామని తెలిపారు. చిన్నారుల భవితవ్యం కోసం బాలగణేశ్, త్రిపుల్ ఎస్ లాంటి పథకాలను తెచ్చామన్నారు. రైతులకే కాకుండా బాలాపూర్ గ్రామస్తులకు, ఖాతాదాలకు అన్ని రకాల సేవలను బ్యాంక్ ద్వారా అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతర 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొలన్ తిరుపతిరెడ్డి, పాలక మండలి సభ్యులు నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, అరుణారెడ్డి, నీరుడి నర్సమ్మ, రావుల లింగం, సంపత్‌రెడ్డి, మహేందర్, ఇబ్రాం బాలయ్య, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బ్యాంక్ సీఈవో జైహింద్, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం



తుక్కుగూడలో జెండాను ఎగురవేస్తున్న కాంగ్రెస్ నాయకులు



నేదునూర్‌లో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

పీసీసీ కార్యదర్శి జానకీరామ్

తుక్కుగూడ: కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని పీసీసీ కార్యదర్శి జానకీరామ్ అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో ఆ పార్టీ 138వ ఆవిర్భావ వేడుకలను నిర్వహించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శివగళ్ల యాదయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, చిన్నారెడ్డి, ధనుంజయ్, రాజు, సల్మాన్, మహేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

నేదునూర్‌లో..

కందుకూరు: పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పని చేస్తోందని ఆ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, అఫ్జల్‌బేగ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నేదునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల కోసం, దేశ శ్రేయస్సు కోసం, నిర్మాణం కోసం పని చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబు, సురేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, రాములు, సంజీవ, శంకర్, రాములు, సుదర్శన్‌రెడ్డి, సురేశ్, రసూల్, రాకేశ్ గౌడ్, జగన్, నర్సింహ, దర్శన్, భాస్కర్, సద్దాం, అల్లావుద్దీన్, రఫీక్, కమాల్ పలువురు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి



కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్: పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం కడ్తాల్, మక్తమాధారంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, కోఆప్షన్ సభ్యుడు జాహంగీర్‌బాబా, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, రాంచందర్‌నాయక్, జహంగీర్‌అలీ, హీరాసింగ్, జవహర్‌లాల్, షాబుద్దీన్,యాదయ్య, బాల్‌రాజ్, సత్యం, మల్లేశ్‌గౌడ్, శ్రీను, విజయ్, భానుకిరణ్ ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

తలకొండపల్లి: మండల పరిధిలోని రాంపూర్ శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం స్వామివారికి అభిషేకం, చక్రతీర్థం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నుంచి గోపురం వరకు పల్లకీసేవ కొనసాగింది. సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాసచారి, ఈఓ స్నేహలత, క్లర్క్ ఆంజనేయులు, మహేష్, శివ, నర్సింహా, యాదయ్య, అర్చకులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.



పల్లకీసేవలో భక్తులు

పసికందు మృతి

వనస్థలిపురం: ప్రసవం అనంతరం పసికందు మృతిచెందడంతో డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే బాబు మృతి చెందాడంటూ బంధువులు ఆందోళనకు దిగారు. ఈ సంఘటన గురువారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన మేరకు.. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం బుగ్గతండాకు చెందిన కాట్రోజ్ సుధాకర్ భార్య సరోజ మూడవ కాన్పు నిమిత్తం బుధవారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో చేరింది. కాగా కాన్పు కష్టం కావడంతో సిజేరియన్ చేయమని బంధువులు కోరగా పరవాలేదంటూ డాక్టర్లు నార్మల్ డెలివరీకి ప్రయత్నించారు. కాగా గురువారం సరోజకు ప్రసవం జరిగి బాబు జన్మించగా బాబుకు ఆక్సిజన్ అందడం లేదంటూ వైద్యులు బాబును నీలోఫర్ ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతిచెందాడు. దీంతో బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. అయితే బాబు మెడకు బొడ్డు పేగులు చుట్టుకోవడం వల్ల కాన్పు కష్టం అయిందని, బాబు పుట్టిన తర్వాత ఆక్సిజన్ అందకపోవడంతో అంబులెన్సులో నీలోఫర్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని డా.అనిల్‌కుమార్ తెలిపారు. కాగా బాధితులు ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలి

ఎల్‌బీనగర్: జనవరి 12న చేపట్టిన చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు స్టాలిన్ కోరారు. చలో పార్లమెంట్ పోస్టర్‌ను గురువారం దిల్‌సుఖ్‌నగర్లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు శివ, వేణు తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలతో ప్రతిభకు గుర్తింపు



బహుమతులు అందుకున్న విద్యార్థులతో అతిథులు

ఆమనగల్లు: పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని ఆమనగల్లు ఎస్ఐ బల్‌రాం అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని బాలుర ప్రభుత్వ పాఠశాలలో గురువారం జ్ఞాన వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఎస్ఐ బల్‌రాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల జ్ఞానవాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన చూచిరాత పరీక్షా పోటీల్లో విజేతలకు ఎస్ఐ బల్‌రాం, ఫౌండేషన్ అధ్యక్షుడు డా.శ్రీనివాసులు నగదు బహుమతులు, షీల్డ్ అందించారు. ఈ పోటీల్లో 6వ తరగతిలో ఇందు(నాగిళ్ల), 7వ తరగతిలో అపూర్వ (మాడ్గుల), 8వ తరగతిలో హిమబిందు(ఆమనగల్లు), 9వ తరగతిలో వైష్ణవి(తలకొండపల్లి), 10వ తరగతిలో తేజ(ఇర్విన్) ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ పాండు, ఫౌండేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, రవీంద్రానంద్, తదితరులు పాల్గొన్నారు.

వధువుకు పెళ్లికానుక అందజేత

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం శెట్టిపల్లిలోని ఆడపడుచులకు పెళ్లికానుకగా రూ.10116 అందిస్తూ గ్రామ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి, సత్యం దంపతులు ఆదర్శంగా నిలుస్తున్నారు. గత సర్పంచ్ ఎన్నికల ముందు.. గ్రామంలో వివాహం చేసుకోబోయే ఆడపడుచులకు పెళ్లికానుకను అందిస్తానని వారు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈమేరకు సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుంచి వారు నూతన వధువుకు పెళ్లికానుక అందిస్తున్నారు. ఈ క్రమంలో శెట్టిపల్లికి చెందిన కొమ్ము కృష్ణమ్మ, రాములయ్య దంపతుల కుమార్తె అశ్విని వివాహ సందర్భంగా గురువారం అశ్వినికి ఎగిరిశెట్టి సత్యం రూ.10116 అందించారు. ఇప్పటివరకు 71 మంది వధువులకు పెళ్లికానుక అందించడం జరిగిందని ఆయన తెలిపారు. స్థానిక నాయకులు వెంకటయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.